ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 2 | సంచిక: 353 | పేజీలు: 4 | వెల: రూ.3/- | సోమవారం 31 మార్చి 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# ప్రభుత్వాలు మారినా సన్నబియ్యం పథకం కొనసాగుతుంది

**సీఎం రేవంత్ రెడ్డి**
**హుజూర్‌నగర్‌లో సన్నబియ్యం పంపిణీని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి**
**శ్రీమంతులు తినే సన్నబియ్యం పేదలు కూడా తినే రోజులు వచ్చాయని వెల్లడి**



**హైదరాబాద్, మార్చి 30 (ప్రభాత ఉదయం):** శ్రీమంతులు తినే సన్నబియ్యం పేదలు కూడా తినే రోజులు వచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ వేదికగా తెలంగాణ వ్యాప్తంగా రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. వచ్చే నెల నుంచి సన్నబియ్యం పంపిణీ ప్రారంభమవుతుందని, ఉగాది రోజున సన్నబియ్యం పంపిణీని ప్రారంభించటం సంతోషకరంగా ఉందని పేర్కొన్నారు.రూ.2లకు కిలో బియ్యం పథకం : పేదలకు 25 లక్షల ఎకరాలను అసైన్డ్ భూములుగా పంచిన చరిత్ర ఇందిరాగాంధీ సొంతమని, రూ.1.90కే పేదలకు కిలో బియ్యం ఇవ్వాలని మొదట కోట్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి భావించారని, ఎన్నికల తర్వాత ప్రభుత్వం మారడంతో రూ.2లకు కిలో బియ్యం పథకాన్ని ఎన్టీఆర్ ప్రారంభించారని గుర్తు చేశారు. పేదలకు బియ్యం ఇచ్చేందుకు 1957లోనే రేషన్ దుకాణాలను ప్రారంభించింది కాంగ్రెస్ పార్టీ అని, దేశంలోనే అత్యధికంగా వడ్లు పండించే జిల్లాల్లో ఒకటి నల్గొండ జిల్లా అని తెలిపారు.నల్గొండ జిల్లా ప్రజలకు గొప్ప చరిత్ర ఉందని, నల్గొండ జిల్లా పోరాటాల గడ్డ అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం సాయుధ పోరాటాలు చేసిన గడ్డ ఇది అని, రజాకార్లకు వ్యతిరేకంగా ఎందరో ప్రాణాలు అర్పించిన గడ్డ ఇదని, రావినారాయణరెడ్డిని దేశంలోనే అత్యధిక మెజార్టీతో లోక్‌సభకు పంపిన గడ్డ ఇదని గుర్తు చేశారు.వచ్చే నెల నుంచి సన్నబియ్యం పంపిణీ ప్రారంభమవుతుందని, దాదాపు 10 లక్షల కొత్త రేషన్‌కార్డులు జారీ కానున్నాయని సీఎస్ శాంతి కుమారి తెలిపారు. సన్నబియ్యం పంపిణీతో ప్రభుత్వంపై రూ.2,800 కోట్ల అదనపు భారం పడుతుందని అన్నారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన సభలో సీఎం, ఉత్తమ్‌కుమార్‌రెడ్డితోపాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## లక్షల మందికి ఉపాధి కల్పించేలా
# ఫ్యూచర్ సిటీ నిర్మాణం



**సీఎం రేవంత్**
**రవీంద్రభారతిలో ఘనంగా ఉగాది వేడుకలు**
**జ్యోతి ప్రజ్వలన చేసి ఉగాది వేడుకలు ప్రారంభించిన సీఎం**
**కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు, సీఎస్ శాంతికుమారి**

**హైదరాబాద్, మార్చి 30 (ప్రభాత ఉదయం):** ప్రపంచ స్థాయిలో హైదరాబాద్‌కు గుర్తింపు తీసుకు రావాలని యత్నిస్తున్నట్లు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నామని ఆయన చెప్పారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో సీఎం పాల్గొని మాట్లాడారు.

విద్య, వైద్యంకే అధిక నిధులు : ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్

..మిగతా 2లో

## ఈ ఏడాది
## రియల్ ఎస్టేట్ రంగం పరుగులు

**ఎర్ర రేగడి భూములు, ఎర్రటి ధాన్యాలతో మంచి ఫలితాలు'**
**రవీంద్ర భారతిలో పంచాంగ శ్రవణం - రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కార్యక్రమం**
**పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం, మంత్రులు, సీఎస్, ప్రజాప్రతినిధులు**

2



## ఆర్ఎస్ఎస్ ఆధునిక
# అక్షయ వటవృక్షం
## ప్రధాని మోడీ

**హైదరాబాద్, మార్చి 30 (ప్రభాత ఉదయం):** ఆర్ఎస్ఎస్ అనేది భారతీయ సజీవ సంస్కృతికి ఆధునిక అక్షయ వటవృక్షమని ప్రధాని మోడీ అభివర్ణించారు. ప్రధాని మోడీ ఆదివారం నాగ్‌పుర్‌లోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడారు. భారతీయ సంస్కృతికి, ఆధునికీకరణకు ఆర్ఎస్ఎస్ మర్రిచెట్టులాంటిదన్నారు. మహాకుంభమేళాలో సంఘ్ కార్యకర్తలు వివిధ రంగాల్లో నిస్వార్థంగా పని చేశారని ప్రశంసించారు. ఆర్ఎస్ఎస్ చేసిన తపస్సు కారణంగానే నేడు దేశం వికసిత్ భారత్ దిశగా సాగుతూ మంచి ఫలాలు ఇస్తుందన్నారు. దేశ ప్రజలకు ఉత్తమమైన వైద్య సేవలు అందించాలన్నదే తమ ప్రభుత్వ విధానమని మోడీ చెప్పుకొచ్చారు. ఇందులో భాగంగానే ఆయుష్మాన్ భారత్ ద్వారా కోట్లాది మందికి ఉచిత వైద్యసేవలు అందుతున్నాయని తెలిపారు. ఇక

..మిగతా 2లో

## మయన్మార్‌లో
# మళ్లీ భూకంపం

**బయటకు పరుగులు పెట్టిన జనం**
**రిక్టర్ స్కేల్‌పై 5.1 తీవ్రత నమోదు**
**మయన్మార్ భూకపం విలయం**
**334 అణుబాంబుల విధ్వంసంతో సమానం!**




**మాండలే, మార్చి 30 (ప్రభాత ఉదయం):** మయన్మార్‌లో మళ్లీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై 5.1 తీవ్రత నమోదైంది. దీంతో ఇళ్ల నుంచి ప్రజలు భయంతో బయటికి పరుగులు తీసినట్లు యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే వెల్లడించింది. మరోవైపు శుక్రవారం సంభవించిన భూకంపాలు దాదాపు 334 అణుబాంబులతో సమానమైన శక్తిని విడుదల చేసి వినాశనం సృష్టించిందని పేర్కొన్నారు. అంతేకాకుండా ఈ ప్రాంతంలో మరిన్ని ప్రకంపనలు వచ్చే ప్రమాదం ఉందని ఆమె హెచ్చరించారు.
భారత టెక్టానిక్ ఫలకాలు యురేషియన్ ప్లేట్స్‌ను వరుసగా ఢీకొంటుండడం వల్ల నెలల తరబడి ఆఫ్టర్‌షాక్స్ వచ్చే అవకాశం ఉందని జెస్ ఫీనిక్స్ తెలిపారు. అలాగే దేశంలో కొనసాగుతున్న అంతర్యుద్ధం కారణంగా మయన్మార్ విపత్తు మరింత తీవ్రమవుతుందని హెచ్చరించారు. కమ్యూనికేషన్‌లో అంతరాయం వల్ల

..మిగతా 2లో

# పండగపూట విషాదం

**చెరువులో మునిగి తల్లి, ముగ్గురు పిల్లలు మృతి!**



**ఎల్లారెడ్డి, మార్చి 30 (ప్రభాత ఉదయం):** పండగ పూట కామారెడ్డి జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. చెరువులో మునిగి తల్లి, ముగ్గురు పిల్లలు మృతిచెందారు. ఎల్లారెడ్డి మండలం వెంకటాపూర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. మృతులను మౌనిక (26), మైథిలి (10), అక్షర (8), వినయ్‌గా గుర్తించారు. ఆదివారం ఉదయం చెరువు వద్ద తల్లి మౌనిక దుస్తులు ఉతుకుతుండగా.. చిన్నారులు ముగ్గురూ స్నానానికి దిగారు. చెరువులో భారీ గుంత ఉండటంతో అందులో పడి

..మిగతా 2లో



# తమిళనాడు ఎన్నికల సర్వే

**తమిళనాడు తదుపరి సీఎంగా స్టాలిన్**
**రెండో స్థానంలో విజయ్ : సర్వే**
**తదుపరి ముఖ్యమంత్రిగా స్టాలిన్‌కు ప్రజల మద్దతు**
**రెండో స్థానంలో టీటవీకే అధ్యక్షుడు విజయ్**

2

# గవర్నర్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

**మంత్రివర్గ విస్తరణపై ప్రధానంగా చర్చ!**
**ఉగాది సందర్భంగా రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి**
**గవర్నర్‌కు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన రేవంత్ రెడ్డి**



హైదరాబాద్, మార్చి 30 (ప్రభాత ఉదయం): రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను సీఎం రేవంత్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి ఉగాది శుభాకాంక్షలను తెలియజేశారు. అనంతరం ఆయనను శాలువతో సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డితో పాటు మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు

..మిగతా 2లో



# ఈ ఏడాది రియల్ ఎస్టేట్ రంగం పరుగులు

హైదరాబాద్, మార్చి 30 (ప్రభాత ఉదయం): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఉగాది వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీఎస్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు. ముందుగా జ్యోతిని వెలిగించి సీఎం రేవంత్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అర్చకులు భద్రాచలం రాములవారి కల్యాణానికి రావాలని ఆహ్వానిస్తూ కల్యాణ పత్రికను ముఖ్యమంత్రికి అందించారు.

ఆ తర్వాత పండితులు బాచంపల్లి సంతోష్‌కుమార్ శాస్త్రి పంచాంగ శ్రవణం చేశారు. ఈ ఏడాది తెలంగాణలో రియల్ ఎస్టేట్ రంగం పరుగులు పెడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం మిథున రాశి, పునర్వసు నక్షత్రంలో ఆవిర్భవించిందన్నారు. తెలుగు రాష్ట్రాల పాలకుల మధ్య పోటీతత్వం పెరుగుతుందని తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పాలకులు పోటీ పడి పాలనను పరుగులు పెట్టిస్తారని పేర్కొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి ప్రజలు మెచ్చే విధంగా ఈ ఏడాది పాలన సాగిస్తారని వివరించారు. తెలంగాణలో వర్షాలకు ఎలాంటి ఇబ్బంది లేదని, పంటలు అద్భుతంగా పండుతాయని వెల్లడించారు. ఎర్ర రేగడి భూములు, ఎర్రటి ధాన్యాలు మంచి ఫలితాలు ఇస్తాయన్నారు. శాంతిభద్రతల విషయంలో పోలీసులు నిరంతరం జాగ్రత్తగా ఉంటూ పని చేస్తారని పంచాంగ శ్రవణ కర్త సంతోష్ కుమార్ శాస్త్రి పంచాంగం వినిపించారు.

పంచాంగం ముగిసిన తర్వాత ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ షడ్రుచుల కలయిక మాదిరి ఉందని కొనియాడారు. విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలకు అధిక నిధులు కేటాయించామని తెలిపారు. పెట్టుబడులు రావాలంటే శాంతిభద్రతలు అదుపులో ఉండాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నామని చెప్పారు.

ఆదాయాన్ని పెంచాలి - పేదలకు పంచాలి : శ్రీమంతులు మాదిరే పేదలూ సన్న బియ్యం తినాలని ఆకాంక్షిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గతేడాది 1.56 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తిని సాధించామని చెప్పారు. దేశంలోనే అత్యధికంగా వరి ఉత్పత్తి చేసిన రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ ఇంత భారీగా వరి ఉత్పత్తి జరగలేదన్నారు.

సన్న బియ్యం పండిస్తే బోనస్ కూడా ఇస్తున్నామని, రాష్ట్రంలో 60 నుంచి 65 శాతం మంది సన్నబియ్యం పండిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఆదాయాన్ని పెంచాలి - పేదలకు పంచాలనేది తమ ప్రభుత్వ ఆలోచన అని స్పష్టం చేశారు. ఇది రాజకీయాలు చేసే సందర్భం కాదని, అభివృద్ధి చేసే సమయమని చెప్పారు. రాష్ట్రాభివృద్ధి కోసం సంస్థలు, పార్టీలతో సత్సంబంధాలు కొనసాగిస్తామని మరోసారి సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.



# మయన్మార్‌లో మళ్లీ భూకంపం

మొదటి పేజీ తరువాయి...

అక్కడి పూర్తిస్థాయి పరిస్థితులను బాహ్య ప్రపంచం గుర్తించడానికి అవకాశం లేకుండా పోయిందని పేర్కొన్నారు.

తాజాగా విడుదలైన మయన్మార్ శాటిలైట్ చిత్రాలు భూకంపం కారణంగా జరిగిన విధ్వంసం ఏ స్థాయిలో ఉందో కళ్లకు కట్టినట్టు చూపుతున్నాయి. రాజధాని మాండలే చుట్టూ ఉన్న మూడు బౌద్ధ దేవాలయాల ధ్వంసమైనట్లు ఆ చిత్రాల ద్వారా తెలుస్తుంది. నివాస గృహాల సముదాయంగా ఉన్న మాండలేలోని ఓ ప్రాంతం నిమిషాల వ్యవధిలోనే అన్ని ఇళ్లు నేలమట్టమై చదునైనా ప్రాంతంగా మారిన దృశ్యాలు భూకంప తీవ్రతకు అద్దం పడుతున్నాయి. దేశంలో ఈ విపత్తు కారణంగా 30 లక్షల మంది నిరాశ్రయులైనట్లు ఐక్యరాజ్య సమితి అంచనా వేసింది.

వివిధ దేశాల నుంచి వస్తోన్న సహాయక బృందాలు భూకంప తాకిడి ప్రాంతాలకు తరలి వెళ్లేందుకు ఆయా చోట్ల ప్రభుత్వ, తిరుగుబాటు దళాల మధ్య జరుగుతోన్న ఘర్షణలు అవరోధంగా మారాయి. ఈ నేపథ్యంలో సహాయక చర్యలను సులభతరం చేసేందుకు పాక్షిక కాల్పుల విరమణను ప్రకటించాయి.

ఇప్పటికే ఈ విపత్తు కారణంగా మృతుల సంఖ్య 10వేలు దాటే అవకాశం ఉందని అమెరికా ఏజెన్సీ అంచనా వేసింది. కాగా, శనివారం సాయంత్రం వరకు 1,644 మంది మృతులను గుర్తించినట్లు మయన్మార్ సైనిక ప్రభుత్వం ప్రకటించింది. మరో 139 మంది ఆచూకీ లభించడం లేదని, దాదాపు 3,408 మంది గాయపడ్డారని పేర్కొంది. ఇక భూఉపరితలానికి 10 కి.మీ లోతులోనే ప్రకంపనల కేంద్రాలు ఉన్నాయని తెలిపింది.

# గవర్నర్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

మొదటి పేజీ తరువాయి...



వేం నరేందర్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్‌లు పాల్గొన్నారు.రేవంత్ రెడ్డి గవర్నర్‌ను కలిసిన సందర్భంగా ప్రధానంగా మంత్రివర్గ విస్తరణపైనే చర్చ కొనసాగినట్లుగా ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఈ నెల 3వ తేదీన మంత్రివర్గ విస్తరణ, మంత్రుల ప్రమాణ స్వీకారం, వారికి శాఖల కేటాయింపులు కూడా ఉండే అవకాశం ఉంటుందని సమాచారం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ వర్గాలకు మంత్రివర్గంలో చోటు దక్కే అవకాశం ఉంది. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డితో కలిసి 12 మంది మంత్రులు ఉన్నారు. మరో ఆరుగురికి కేబినెట్‌లో చోటు దక్కే అవకాశం ఉంది. అయితే ప్రస్తుతం మంత్రివర్గ విస్తరణలో మరో నలుగురికి మాత్రమే చోటు కల్పించే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరో ఇద్దరికి కొద్దికాలం తర్వాతనే అవకాశం లభించనున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. గవర్నర్ భేటీ సుమారు గంటన్నర పాటు కొనసాగింది.

## లక్షల మందికి ఉపాధి కల్పించేలా

# ఫ్యూచర్ సిటీ నిర్మాణం



మొదటి పేజీ తరువాయి...

షడ్రుచుల కలయికలా ఉందని అన్నారు. ఆదాయం పెంచాలి, పేదలకు పంచాలనేదే ఆయన ఆలోచనని వెల్లడించారు. బడ్జెట్‌లో విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలకు అధిక నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు.

ఉపాధి కల్పించేలా : రాష్ట్రానికి పెట్టుబడులు రావాలంటే శాంతిభద్రతలు అదుపులో ఉండాలని, దేశానికి తెలంగాణ ఆదర్శంగా ఉండేలా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతామని సీఎం ఈ సందర్భంగా తెలిపారు. మూసీ ప్రక్షాళన, ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి యత్నిస్తున్నట్లు చెప్పారు. ఫ్యూచర్ సిటీ ప్రజలు నివసించే నగరమే కాదని, పెట్టుబడుల నగరమని, లక్షలాది మందికి ఉపాధి కల్పించేలా ఫ్యూచర్ సిటీ నిర్మాణం ఉంటుందని తెలిపారు. అభివృద్ధి జరుగుతున్నప్పుడు కొన్ని అడ్డంకులు తప్పవన్నారు. ఏ విధానానికీ నూటికి నూరు శాతం ఆమోదం ఉండదని అభిప్రాయపడ్డారు.

అత్యధికంగా వరి పండించిన రాష్ట్రంగా : శ్రీమంతుల మాదిరే పేదలూ సన్నబియ్యం తినాలని ఆకాంక్షిస్తున్నారని తెలిపారు. తెలంగాణలో గతేడాది 1.56 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తిని సాధించినట్లు తెలిపారు. దేశంలోనే అత్యధికంగా వరి పండించిన రాష్ట్రంగా తెలంగాణ అవతరించినట్లు పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ ఇంత భారీగా ఉత్పత్తి జరగలేదని తెలిపారు. సన్న బియ్యం పండిస్తే బోనస్ కూడా ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 60 నుంచి 65 శాతం మంది సన్నబియ్యం పండిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

# తమిళనాడు ఎన్నికల సర్వే

## తమిళనాడు తదుపరి సీఎంగా స్టాలిన్ రెండో స్థానంలో విజయ్ : సర్వే
## తదుపరి ముఖ్యమంత్రిగా స్టాలిన్‌కు ప్రజల మద్దతు రెండో స్థానంలో టీటవీకే అధ్యక్షుడు విజయ్



చెన్నైమార్చి 30 (ప్రభాత ఉదయం): తమిళనాడులో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటి నుంచే అన్ని పార్టీలు ఎన్నికలు కోసం వ్యూహాలను రచిస్తున్నాయి. రాష్ట్రానికి ప్రస్తుతం ఎన్నికలు జరిగితే ఎవరిని ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటారనే ప్రశ్నకు రాష్ట్ర ప్రజల్లో అత్యధికులు డీఎంకే అధ్యక్షుడు, ముఖ్యమంత్రి స్టాలిన్‌కు పట్టం కట్టారు. ఇక తొలిసారే ఎన్నికల బరిలోకి దిగుతున్న టీవీకే అధ్యక్షుడు విజయ్ రెండోస్థానం దక్కించుకోగా, ప్రధాన ప్రతిపక్షనేత ఎడప్పాడి పళనిసామి మూడో స్థానానికి పరిమితమయ్యారు. ఎన్నికలు, ప్రజల జీవనస్థితికి సంబంధించి దేశవ్యాప్తంగా ప్రజాభిప్రాయాలు సేకరించేందుకు సి.ఓటర్స్ సంస్థ ఓ సర్వేను నిర్వహించింది. అందులో ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి.

తమిళనాడుకు ప్రస్తుతం ఎన్నికలు జరిగితే ఎవరిని ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటారనే ప్రశ్నకు అత్యధికంగా 27శాతం మంది డీఎంకే అధ్యక్షుడు, ముఖ్యమంత్రి స్టాలిన్ వైపు ప్రజలు మొగ్గుచూపారు. టీవీకే అధ్యక్షుడు విజయ్‌కు 18శాతం, అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామికి 10శాతం, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలైకు 9శాతం మంది మద్దతిచ్చారు. ఈ సర్వే ద్వారా రాష్ట్రంలో స్టాలిన్‌కు ప్రజల మద్దతు ఉందని, తర్వాత ఎక్కువ ప్రజామద్దతు కలిగిన నేతగా విజయ్ ఉన్నారనే విషయం వెల్లడైంది.

### పనితీరుకే మళ్లీ పట్టం

రాష్ట్ర ప్రభుత్వ పనితీరు ఎలా ఉందనే ప్రశ్నకు 50శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. అందులో 15 శాతం మంది అత్యంత సంతృప్తికరంగా ఉందని తెలిపారు. 36శాతం మంది సంతృప్తికరంగా ఉందని చెప్పారు. 25శాతం మంది మాత్రం అసంతృప్తి వ్యక్తం చేయగా, 24శాతం మంది సమాధానం చెప్పలేమని వెల్లడించారు. ముఖ్యమంత్రిగా స్టాలిన్ పరిపాలన, పనితీరు ఎలా ఉందనే ప్రశ్నకు 22 శాతం మంది అత్యంత అద్భుతంగా ఉందని, 33శాతం మంది సంతృప్తికరంగా ఉందని చెప్పారు. 22 శాతం మంది మాత్రం అసంతృప్తి వ్యక్తం చేయగా 23 శాతం మంది సమాధానం చెప్పడం కష్టమని పేర్కొన్నారు. మొత్తమ్మీద స్టాలిన్ నాయకత్వంలోని డీఎంకే ప్రభుత్వంపై అత్యధికులు సంతృప్తి వ్యక్తం చేశారు.

### మహిళా భద్రతపై ఆందోళన

ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న ముఖ్యమైన సమస్యల విషయానికొస్తే, 15శాతం మంది మహిళా భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల భద్రతకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిత్యావసర ధరలు బాగా పెరిగినట్టు 12 శాతం, మత్తుపదార్థాల సమస్య ఎక్కువగా ఉందని 10 శాతం, నిరుద్యోగ సమస్య ఉందని 8 శాతం మంది అభిప్రాయాలు వెల్లడించారు. మీ నియోజకవర్గం ఎమ్మెల్యే పనితీరు ఎలా ఉందనే ప్రశ్నకు 16శాతం మంది మాత్రమే సంతృప్తి వ్యక్తం చేశారు.

# 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో 'పింక్ వైరస్'


## ప్రస్తుతం కాంగ్రెస్ నేతలకు 'కరప్షన్ వైరస్'!



హైదరాబాద్, మార్చి 30 (ప్రభాత ఉదయం): కేంద్ర మంత్రి బండిసంజయ్ ఉగాది సందర్భంగా తెలుగు ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కరీంనగర్ లోని తన నివాసంలో కేంద్ర మంత్రి మీడియాతో మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో భారతదేశం ఆర్థిక ప్రగతిలో దూసుకుపోతోందని, ప్రధాని చేస్తున్న కృషిలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జ్యోతిష్య పండితుల ప్రకారం.. ఈ ఏడాది దొంగతనాలు పెరిగే అవకాశముందని, ప్రజా ప్రతినిధులు, అధికారులు విచ్చలవిడిగా అవినీతికి పాల్పడతారని, కొత్త వ్యాధులు ప్రబలే సూచనలు ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్ పాలనను గమనిస్తే ఈ జ్యోతిష్య ఫలితాలు నిజమని అర్థమవుతోందని అన్నారు. కాంగ్రెస్ నేతలకు 'కరప్షన్ వైరస్' సోకిందని విమర్శించారు. ప్రభుత్వ కాంట్రాక్టుల నుంచి పెండింగ్ బిల్లుల వరకు ప్రతి దాంట్లోనూ కమీషన్లు తీసుకోవడం సహజమైపోయిందని ఆరోపించారు. కాంగ్రెస్ అవినీతి వల్ల అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో 'పింక్ వైరస్' సోకి ప్రజలు నష్టపోయారని సంజయ్ విమర్శించారు. బీజేపీ చేసిన పోరాటాల వల్ల తెలంగాణ ఈ పింక్ వైరస్ నుంచి విముక్తి పొందిందని పేర్కొన్నారు. సన్నబియ్యం పంపిణీని స్వాగతించిన బండి సంజయ్, బియ్యం ఖర్చంతా కేంద్రమే భరిస్తోందని తెలిపారు. ఒక్క కిలో బియ్యం కోసం రూ. 40 మోడీ సర్కారే చెల్లిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ. 10 ఖర్చు చేస్తున్నదని వివరించారు. ఈ నేపథ్యంలో అన్ని రేషన్ షాపుల్లో ప్రధాని మోడీ ఫోటోలు పెట్టాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసును కాంగ్రెస్ ప్రభుత్వం నీరుగారుస్తోందని ఆరోపించారు. శ్రవణ్ రావు సహా అందరికీ బెయిల్ వచ్చేలా కాంగ్రెస్ సహకరిస్తోందని అన్నారు. గత ఎన్నికల ముందు కేసీఆర్ కుటుంబాన్ని జైల్లో వేస్తామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు యూటర్న్ తీసుకున్నారని విమర్శించారు.

జీహెచ్ఎంసీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ మజ్లిస్‌ను గెలిపించేందుకు పోటీకి దూరంగా ఉంటున్నాయని అన్నారు. బీజేపీకి సరిపడా బలం లేకపోయినా పోటీ చేస్తామని చెప్పారు. ఆర్ఎస్ఎస్ దేశభక్తి కలిగిన సంస్థ అని, హిందూ సమాజాన్ని సంఘటితం చేయడమే ఆ సంస్థ లక్ష్యమని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఆర్ఎస్ఎస్ ఉగ్రవాదులకు అండగా నిలబడదని, కానీ మజ్లిస్ టెర్రరిస్టులకు అడ్డాగా మారిందని ఆరోపించారు. మజ్లిస్ పార్టీకి తెలంగాణ అంతటా పోటీ చేసే దమ్మే లేదని విమర్శించారు. అధికారంలో ఉన్న ఏ పార్టీకి అయినా మజ్లిస్ మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉంటుందని, అది వారి వ్యాపార ధోరణిని కాపాడుకునేందుకు మాత్రమేనని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు సవాల్ విసిరిన బండి సంజయ్, జీహెచ్ఎంసీ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ అభ్యర్థులను నిలబెట్టి వేర్వేరుగా పోటీ చేయాలని కోరారు. లేనిపక్షంలో ప్రజలు వీరికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.



# పుతిన్ లగ్జరీ కారులో భారీ పేలుడు

## హత్యాయత్నమా..!

న్యూఢిల్లీ, మార్చి 30 (ప్రభాత ఉదయం): రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు చెందిన అధికారిక కార్లలో అత్యంత లగ్జరీ కారు అయిన లిమోజిన్‌లో భారీ పేలుడు సంభవించింది. మాస్కో నడిబొడ్డున జరిగిన ఈ ఘటన రష్యా అధ్యక్షుడి భద్రతపై పలు అనుమానాలు రేకెత్తిస్తోంది. పుతిన్‌పై హత్యాయత్నం జరిగిందా..? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనతో ప్రపంచ నేతలంతా ఉలిక్కిపడ్డారు. రష్యా మీడియా వెల్లడించిన కథనాల ప్రకారం.. పుతిన్‌కు చెందిన అత్యంత ఖరీదైన కారు లిమోజిన్.. లుబియాంకాలోని ఎఫ్ఎస్‌బీ ప్రధాన కార్యాలయం సమీపంలో కాలిపోతూ కనిపించింది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. కారు ఇంజిన్ నుంచి మంటలు ప్రారంభమై వాహనంలోకి వ్యాపించాయి. అగ్నిమాపక సిబ్బంది వచ్చేలోపు అక్కడికి సమీపంలోని రెస్టారెంట్‌లోని సిబ్బంది కారుకు అంటుకున్న మంటలను ఆర్పేందుకు ముందుకు వచ్చారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఫుటేజీలో వాహనం నుంచి దట్టమైన నల్లటి పొగ రావడం, కారు వెనుక భాగం దెబ్బతినడాన్ని చూడవచ్చు. ఈ పేలుడుకుగల కారణం ఇంకా తెలియరాలేదని, ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదని రష్యన్ మీడియా పేర్కొంది. ఈ కారును ప్రెసిడెన్షియల్ ఎస్టేట్ డిపార్ట్‌మెంట్ పర్యవేక్షిస్తుంటుందని తెలిపింది. పేలుడుపై దర్యాప్తు జరుపుతున్నట్లు పేర్కొంది. ఇదిలావుంటే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆరోగ్యం క్షీణిస్తోందని, ఆయన త్వరలో చనిపోతారని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ ఇటీవల వ్యాఖ్యానించారు. గత బుధవారం జరిగిన ఒక ఇంటర్వ్యూలో జెలెన్‌స్కీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు పుతిన్ కారు తగలబడిన ఘటన నేపథ్యంలో రష్యా అధ్యక్షుడి మరణాన్ని జెలెన్‌స్కీ ముందే ఊహించారంటూ కథనాలు వెలువడుతున్నాయి.

# ఆర్ఎస్ఎస్ ఆధునిక అక్షయ వటవృక్షం

మొదటి పేజీ తరువాయి...

జనరిక్ ఔషధ కేంద్రాల ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు చౌకగా మందులు లభిస్తున్నాయని చెప్పారు. దీంతో వేల కోట్లలో ప్రజల సొమ్ము ఆదా అవుతోందని తెలిపారు. ఎయిమ్స్‌ను మూడు రెట్లు పెంచామని.. నిపుణులైన వైద్యులను ప్రజలకు అందుబాటు లోకి తేవడమే తమ లక్ష్యమని మోడీ పేర్కొన్నారు.

# పండగపూట విషాదం

మొదటి పేజీ తరువాయి...

మునిగిపోయారు. చిన్నారులను కాపాడేందుకు తల్లి యత్నించింది. ఈ క్రమంలో తల్లితో పాటు పిల్లలు ముగ్గురూ చెరువులో మునిగి చనిపోయారు. తల్లి, పిల్లలు మృతిచెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. స్థానికులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

# మహనీయుల జయంతి వేడుకలకు రండి



రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ పి అర్చన జయప్రకాష్ కు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు



మైలార్ దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డికి ఆహ్వాన పత్రిక నందచేస్తున్న కమిటీ ప్రతినిధులు

బుద్వేల్, మార్చి30(ప్రభాత ఉదయం) : ఏప్రిల్ 5న భారత ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌ం, 14న నిర్వహించనున్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు హాజరు కావాలని కోరుతు రాజేంద్రనగర్, మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్లు పి.అర్చన జయప్రకాశ్, తోకల శ్రీనివాస్ రెడ్డిలకు మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ ప్రతినిధులు ఆదివారం ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాజేంద్రనగర్ సర్కిల్ లో మహనీయుల జయంతి వేడుకలను ఎంతో వేడుకగా నిర్వహిస్తారని, ఈ సంవత్సరం కూడా అందరు ఐక్యంగా పెద్ద ఎత్తున నిర్వహించాలన్నారు. దేశం కోసం, జాతి కోసం సేవలందించిన వారి త్యాగాలను, సేవలను గుర్తు చేసుకోవడం మంచిదన్నారు. నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకుని నిస్వార్థంగా సేవలందించే విదంగా ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు ఎ.సూర్యం, ప్రధాన కార్యదర్శి దాసరి రమేశ్, కోశాధికారి మంగళారం శ్రీనివాస్, కమిటీ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మజ్లిస్ నాయకులకు కూడా ఆహ్వానాన్ని అందజేశారు.





మజ్లిస్ నాయకులకు ఆహ్వానం



మసీదుల వద్ద ఏర్పాట్లను పరిశీలించిన రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్, అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ నాగేశ్వర్ రావులు

## ఈదుల్ ఫితర్ సందర్భంగా పటిష్ట పోలీస్ బందోబస్తు

### ఏసీపీ తుల శ్రీనివాస్

బుద్వేల్, మార్చి30(ప్రభాత ఉదయం) : ఈ నెల 30న ముస్లీం సోదరులు నిర్వహించుకునే ఈదుల్ ఫితర్ (రంజాన్) వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండ రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని సులేమాన్నగర్, ఎంఎం పహడీ, చింతల్ మెట్, హసన్ నగర్ తదితర ప్రాంతాలలో పోలీసులు ఆదివారం పర్యటించారు. రంజాన్ సందర్భంగా ప్రార్థనలు జరిగే మసీదు ల వద్ద బందోబస్తు, రహదారులలో, ఈద్గాల వద్ద బందోబస్తు తదితర అంశాలపై ఆయా ప్రాంతాలను తిరిగి తెలుసుకున్నారు. రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్, అత్తాపూర్, రాజేంద్రనగర్, మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ల ఇన్స్ పెక్టర్ లు నాగేశ్వర్ రావు, క్యాస్ట్రో, నరేందర్ లు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.



## కళ్యాణ పత్రికను ఆవిష్కరిస్తున్న భక్తులు

### ఏప్రిల్ 20 మల్లన్న కళ్యాణం

బుద్వేల్, మార్చి30(ప్రభాత ఉదయం) : ఏప్రిల్ 20వ తేదీన రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్‌రీడ చైతన్య విలాస్ కాలనీలో గల శ్రీ మల్లన్న స్వామీ దేవాలయంలో మల్లన్న కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించడానికి దేవాలయ కమిటీ సభ్యులు సన్నాహాలు చేస్తున్నారు. అందులో బాగంగా ఆదివారం కళ్యాణ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రణవభక్త సమాజం అధ్యక్షుడు మోంద్ర నర్సింహ్మ, మోంద్ర గౌరీశంకర్, కాడెం నర్సింగ్ రావు, సులిగె వెంకటేశ్, శ్రీనివాస్, ఎన్.మహేందర్, బంగి శ్రీనివాస్, ఎన్. రమేశ్, పూర్ణచందర్, బండారు రమేశ్, ఎన్.రాజు, బి.హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.



ఉగాది వేడుకల్లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్



పంచాంగ శ్రవణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు టి ప్రేమ్‌దాస్ గౌడ్

## ప్రజలందరికి మేలు జరగాలి

### ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్

బుద్వేల్, మార్చి30(ప్రభాత ఉదయం): విశ్వావసు నామ సంవత్సరంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలందరికి మేలు కలుగాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నానని ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్ అన్నారు. ఉగాధి పర్వదినం సందర్భంగా ఆదివారం సాయంత్రం మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలో ఉన్న శ్రీ వాసవీ కన్యక పరమేశ్వరీ దేవాలయం, శ్రీ బంగారు మైసమ్మ దేవాలయం, శ్రీ జయదుర్గాదేవీ దేవాలయాలలో జరిగిన పంచాంగ శ్రవణ పఠనం కార్యక్రమాలలో మాజీ కార్పోరేటర్ టి.ప్రేందాస్ గౌడ్ తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలుగు సంవత్సరాది ఉగాధి నుంచి ప్రజలందరికి మంచి జరగాలన్నారు. వేసవి లో ప్రజల నీటి కష్టాలు తీరబడాలని, ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని భగవంతున్ని కోరుకుంటున్నానన్నారు. కార్యక్రమంలో నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



అత్తాపూర్ నుంచి ఆరాంఘర్ వైపు వెలుతున్న సోహెల్ అనే పాదచారిని పిల్లర్ నెంబర్ 243 వద్ద బైక్ పై వెళుతున్న వ్యక్తి ఢీ కొట్టడంతో సోహెల్ తలకు బలమైన గాయాలు తగిలాయి. అత్తాపూర్ పోలీసులు ఆ యువకున్ని ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బుద్వేల్, ప్రభాత ఉదయం



చలివేంద్రాన్ని ప్రారంభించి పాదచారులకు నీరు పోస్తున్న రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్

## చలివేంద్రాలు ఏర్పాటు చేయడం మంచిది

### రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్

బుద్వేల్, మార్చి30(ప్రభాత ఉదయం) వేసవి కాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం మం చిదని రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్ అన్నారు. హైదర్ గూడ పిల్లర్ నెంబర్ 143 వద్ద రాం పాల్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్న యువకులు, స్వచ్ఛంద సంస్థలు వాటి పర్యవేక్షణ కూడా చూసుకోవాలన్నారు. ప్రతి రోజు నీటిని నిల్వ చేసే పాత్రలను శుభ్రం చేసి ఉం చాలన్నారు. చలివేంద్రాల వద్ద ఒక వ్యక్తిని ఏర్పాటు చేసి నీరు కలుషితం కాకుండ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాంటి పరిస్తితులలోనే చలివేంద్రాలను ఏర్పాటు చేయడం మంచిదన్నారు. కార్యక్రమంలో మజ్లిస్ నాయకులు ప్రవీణ్ నావేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఏడాది కేసీఆర్‌కు అనుకూలం

### రేవంత్ రెడ్డికి పదవీగండాలు ఎక్కువ.. రాజేశ్వర సిద్ధాంతి పంచాంగ శ్రవణం!

హైదరాబాద్, మార్చి 26 (ప్రభాత ఉదయం): ఈ ఏడాది రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగినా బీఆర్ఎస్‌దే విజయమని పంచాంగకర్త శ్రీ రాజేశ్వర సిద్ధాంతి తెలిపారు. కేసీఆర్‌కు ఈ ఏడాది సానుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ ఉగాది వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా రాజేశ్వర సిద్ధాంతి పంచాంగ శ్రవణం చేశారు. 'కుజుడు నీచ స్థానంలో ఉన్నాడు కాబట్టి ఈ ఏడాది రైతులను పట్టించుకునే స్థితి ఉండదు. ప్రభుత్వం ప్రకటించిన పథకాలు నామమాత్రంగానే ముందుకు వెళ్లడానికి అవకాశం ఉంది. కుజుడు వ్యయ స్థానంలో స్తంభింపడి ఉన్నాడో.. కొద్దిరోజుల తర్వాత పోలీసు వ్యవస్థకు అధికారాలు ఎక్కువయ్యే అవకాశం ఉంది. ఈ ఏడాది చివరి వరకు కూడా ప్రభుత్వం చెప్పుచేతుల్లోనే అధికార దుర్వినియోగం అవుతుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారాలు జాగ్రత్తగా ఉండాలి.. కొత్త పెట్టుబడులు పెట్టకూడదు. సంవత్సరాంతంలో కొంత మెరుగుపడే



అవకాశం ఉంటుంది.' అని రాజేశ్వర సిద్ధాంతి తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ది కర్కాటక రాశి అని రాజేశ్వర సిద్ధాంతి తెలిపారు. ఈ రాశికి ఆదాయం 8, వ్యయం 2, రాజపూజ్యం 7, అవమానం 3 ఉందన్నారు. ఆశ్లేష నక్షత్రం, కర్కాటక రాశిలో కేసీఆర్ జన్మించారని.. మేష లగ్నం, బృహస్పతి ద్వితీయ స్థానంలో, శనైశ్చరుడు ఉచ్ఛ స్థానంలో ఉన్నాడని చెప్పారు. బృహస్పతి వ్యయంలో ఉన్నప్పటికీ అష్టమ స్థానంలో ఉన్న శనైశ్చరుడి ఇబ్బంది పోతుందని అన్నారు. ఫలితంగా కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ ఏడాది మళ్లీ ముఖ్యమంత్రిగా పట్టం పట్టడానికి అవకాశం ఉందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీది ధనుస్సు రాశి అని చెప్పారు. ఈ ఏడాది పార్టీపై మీడియా దుష్ప్రచారం చేసే అవకాశం ఉందని తెలిపారు. కాబట్టి బీఆర్ఎస్ పార్టీ నాయకులు మీడియాతో మాట్లాడేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. బృహస్పతి సప్తమి స్థితిలో ఉన్నాడు కాబట్టి.. వార్డు మెంబర్ నుంచి ఎమ్మెల్యే, ఎంపీ స్థాయి వరకు ఏ ఎన్నికలు జరిగినా బీఆర్ఎస్ పార్టీదే విజయమని స్పష్టం చేశారు. కానీ రాజులు ఎన్నికలు పెట్టేందుకు ఇబ్బంది పడే పరిస్థితులు ఉన్నాయన్నారు. వారి రాజ్యాధికారం కాపాడుకునేందుకే తాపత్రయ పడాల్సి వస్తుందన్నారు. కోర్టులు ముందుకొచ్చి మొట్టికాయలు వేస్తేనే ఎన్నికలు పెట్టే పరిస్థితి వస్తుందని చెప్పారు. కాబట్టి ఈ ఏడాదిలో వీలైనంత ఎక్కువగా ఎన్నికలు వాయిదా పడే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిది కన్యా రాశి అని చెప్పారు. ఈ రాశికి ఆదాయం 14, వ్యయం 2 రాజపూజ్యం 6, అవమానం 6గా ఉంటుందని తెలిపారు. అయితే ఇన్ని రోజులు మంచి స్థితిలో ఉన్న బృహస్పతి మే 14 రోజున స్థాన చలనం చెందుతాడని చెప్పారు. అప్పటి నుంచి పదవీగండాలు ఎక్కువయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు.

# రాజేంద్రనగర్ సర్కిల్‌లో ఘనంగా ఉగాది వేడుకలు





హైదర్‌గూడ శ్రీ మల్కిదాస్ ఆంజనేయ స్వామి ఆలయంలో పంచాంగ శ్రవణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రణవ భక్త సమాజం సభ్యులు



బుద్వేల్ టీచర్స్ కాలనీ శ్రీ కట్ట మైసమ్మ ఆలయంలో పంచాంగ శ్రవణం కార్యక్రమం వింటున్న భక్తులు



ఉగాది పచ్చడితో చిన్నారి



రాజేంద్రనగర్ శ్రీ మాతా పోచమ్మ ఆలయంలో ఉగాది పండుగ రోజున భక్తులు



ఉప్పర్ పల్లి శ్రీ శివాంజనేయ స్వామీ దేవాలయంలో పంచాంగం చెబుతున్న కృష్ణ ప్రసాద్ శర్మ పంతులు



హైదర్ గూడ బాబు జగ్జీవన్ రాం కమ్యూనిటి హాల్ ఆవరణలో గల పోచమ్మ ఆలయంలో పచ్చడి కార్యక్రమం

బుద్వేల్, మార్చి30(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఆదివారం తెలుగు సం వత్సరాది ఉగాది వేడుకలను ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. విశ్వావసు నామ సంవత్సరం లో దేవుడు తమను చల్లంగా చూడాలని దేవాలయాలలో మొక్కులు చెల్లించుకున్నారు. దేవాలయాలలో వేధ బ్రాహ్మణ పండితులు పంచాంగ శ్రవణం చెప్పి ఈ సంవత్సరంలో పరిస్థితులు ఏ విదంగా ఉంటాయో భక్తులకు వివరించారు. బుద్వేల్ టీచర్స్ కాలనీలో గల శ్రీ కట్ట మైసమ్మ, ఉప్పర్పల్లి శ్రీ శివాంజనేయ స్వామీ దేవాలయం, హైదర్ గూడ శ్రీ పబ్బతి అం జనేయ స్వామీ దేవాలయం, హైదర్ గూడ బాబుజగ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాల్ ఆవరణలోని శ్రీ పోచమ్మ దేవాలయం, శివరాంపల్లి ప్రశాంతాకాలనీ ఐఖ్యత వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ శ్రీ మాతా పోచమ్మ దేవాలయం లో, రాజేంద్రనగర్ శ్రీ వెంకటేశ్వర స్వామీ దేవాలయం (హరిహర క్షేత్రం) అవరణలో, ప్రగతి కాలనీ శ్రీ పంచాయత శక్తి పీఠంలో, బుద్వేల్ శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయం, ఎర్రబోడ సప్తగిరి వెంకటేశ్వర స్వామీ దేవాలయం, దుర్గానగర్ శ్రీ జయదుర్గాదేవీ దేవాలయం, కాటేదాన్ శ్రీ ఆంజనేయ స్వామీ దేవాలయం, ఎర్రబోడ సప్తగిరి వెంకటేశ్వర స్వామీ దేవాలయం, దుర్గానగర్ శ్రీ జయదుర్గాదేవీ దేవాలయం, కాటేదాన్ శ్రీ ఆంజనేయ స్వామీ దేవాలయం, పద్మశాలిపురం శ్రీ కేదారాశ్వేరి దేవాలయం, బవానీకాలనీ శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామీ దేవాయాలలో పంచాంగ శ్రవణ కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకలలో ఆయా బస్తీలు, కాలనీల పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.



# చలివేంద్రం ప్రారంభించిన శ్రీనివాస్ రెడ్డి

శంషాబాద్,మార్చ్ 30(ప్రభాత ఉదయం) రామాంజపురం గ్రామపంచాయతీ పరిధిలోని కవెలిగూడ చౌరస్తాలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. గ్రామ యువ నాయకుడు పుంజాల మహేష్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల దాహాన్ని తీర్చడానికి మహేష్ కుమార్ ముందుకు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలకు ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలను అందరూ ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్రీశైలం. మల్లేష్. రాజు. రాజేందర్ రెడ్డి. యాదయ్య. విజయ్. శ్రీనివాస్. శ్రీకాంత్. ఈశ్వరయ్య. కుమార్. కృష్ణ. శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



# ఉగాది సందర్భంగా ధర్మగిరిలో అన్నదానం

## సాయి దర్శనానికి భారీగా తరలివచ్చిన భక్తులు

శంషాబాద్,మార్చ్ 30( ప్రభాత ఉదయం) విశ్వా వసు నామ నూతన తెలుగు సంవత్సర సందర్భంగా శంషాబాద్ పట్టణంలోని శ్రీ ధర్మగిరి సాయిబాబా ఆలయంలో ఆదివారం అన్నదానం నిర్వహించారు. మధ్యాహ్నం నిర్వహించిన కాకడ హారతి కార్యక్రమానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు. హారతి అనంతరం ఆలయ వ్యవస్థాపక అధ్యక్షురాలు ధరణి మాత. ట్రస్ట్ బోర్డు సభ్యుడు శివ సాయి దత్తు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శంషాబాద్ తో పాటు పరిసర గ్రామాలకు చెందిన సాయి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు . ఈ సంవత్సరం మొత్తం స్వామి దయతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆశిస్తున్నట్లు శివ సాయి దత్తు తెలిపారు. శంషాబాద్. మామిడిపల్లి. జల్ పల్లి. కాటేదాన్. సిఆర్పిఎఫ్ క్వార్టర్స్. శ్రీరామ్నగర్ కాలనీ. శాతం రాయి. గగన్ పహాడ్ తదితర ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకున్న అనంతరం భోజన ప్రసాదాన్ని స్వీకరించారు.



## కొత్తకోట పట్టణం కేంద్రంలో మణికంఠ జువెలరీ ప్రారంభం

కొత్తకోట, మార్చి 30(ప్రభాత ఉదయం): కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని కర్నూల్ రోడ్డులో స్థానికుడు నాగరాజు ఏర్పాటు చేసిన మణికంఠ జ్యువలరీ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మూలమల్ల భీమ్ రెడ్డి, నాగరాల తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొని మణికంఠ జ్యువలరీ షాప్ నిర్వాహకులు నాగరాజును..వారి కుటుంబ సభ్యులను కలసి నూతన షాప్ ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.


## శ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవస్థానంలో పంచాంగ శ్రవణం, కవి సమ్మేళనం



గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 30 (ప్రభాత ఉదయం) విద్వత్ గద్వాల సాహితీ ఆధ్వర్యంలో విశ్వావసునామ (ఉగాది) సంవత్సరం సందర్భంగా శ్రీ సంతాన వేణుగోపాలస్వామి దేవస్థానంలో ఆదివారం సాయంత్రం 5 గంటలకు కవి సమ్మేళనం పంచాంగ శ్రవణం ఆలయ కమిటీ నిర్వహించారు. కవి సమ్మేళనం చాలా ఘనంగా జరిగింది ఈ కవి సమ్మేళనంలో వారణాసినాగేశ్వర చారి కిషోర్ కుమార్, రాజేష్, గోసాయి వేణు, ఒగ్గు నాగరాజు బోరవెల్లి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. శ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవస్థాన ధర్మకర్త సంయుక్త కవులకు ఘనంగా సన్మానం చేశారు. పంచాంగ శ్రవణంలో అధిక భక్తులు పాల్గొని రాశుల ఫలితాలు గోచార ఫలితాలు తెలుసుకొని శ్రీ సంతాన వేణుగోపాలస్వామి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి అనుగ్రహానికి పాత్రులు అయినారు.

# గద్వాల జిల్లాలో భక్తి శ్రద్ధలతో ఉగాది



మల్దకల్‌లో పంచాంగం నిర్వహిస్తున్న పురోహితులు

## శ్రీవిశ్వావసు నామ సంవత్సరానికి స్వాగతం పలికిన ప్రజలు
## గ్రామదేవతల ఆలయాల్లో భక్తుల సందడి
## పంచాంగాన్ని చదివిన పురోహితులు

గద్వాల టౌన్,మార్చి30(ప్రభాత ఉదయం) శ్రీవిశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని జిల్లా ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రధాన ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. రైతులు కాడెద్దులను అందంగా అలంకరించి, పొలాలకు తీసుకెళ్లారు. దుక్కులు దున్ని పొలం పనులు ప్రారంభించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని గద్వాల పట్టణ ప్రజలు ఆదివారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. రైతులు వేకువజామునే పొలాలకు వెళ్లి వ్యవసాయ పరికరాలకు పూజలు చేసి ఖరీఫ్ సాగుకు శ్రీకారం చుట్టారు. ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గద్వాల పట్టణంలోని ఆలయాలకు భక్తులు పోటెత్తారు. స్థానిక సుంకలమ్మ ఆలయం, న్యూగంజ్ సమీపంలోని ఈదెమ్మ ఆలయాలకు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి నైవేద్యాలు, కొబ్బరికాయలు సమర్పించారు. రైతులు కుటుంబసభ్యులతో కలిసి పొలాలకు వెళ్లి వ్యవసాయ పనిముట్లకు పూజలు నిర్వహించి, పొలం పనులను



కాడెద్దులకు పూజలు చేసిన రైతులు

ప్రారంభించారు. రైతు కుటుంబాలు ఎక్కువగా నివసించే పట్టణంలోని గంటవీధి, తెలుగుపేట, బీసీ కాలనీ, చింతలపేట, దౌదర్‌పల్లి, జమ్మిచేడు, నదీఅగ్రహారం, వెంకంపేట తదితర ప్రాంతాల్లో ఉగాది వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు.

## కాలనీలలో పార్కులను ఏర్పాటు చేసి

# ఆహ్లాద వాతావరణం కల్పిస్తాం

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## భవాని కాలనీ కమ్యూనిటీ పార్క్ ఆవిష్కరణ

బండ్లగూడ, మార్చి 30(ప్రభాత ఉదయం) నియోజక వర్గంలోని కాలనీల ప్రజల కు ఆహ్లాద వాతావరణ కల్పించడానికి కాలనీలలో గల పార్కులలో వసతులు కల్పించడానికి కృషి చేస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు. ఆదివారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు లో గల భవాని కాలనీలో ఉగాది పండుగను పురస్కరించుకొని కమ్యూనిటీ పార్క్ ను స్థానిక ఎమ్మెల్యే శ్రీ ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర , స్థానిక నాయకులు మహేందర్ గౌడ్ , సాగర్ గౌడ్ , భూపాల్ గౌడ్ , శ్రీనాథ్ రెడ్డి , ఆల్ కాలనీ ఫెడరేషన్ సభ్యులు పాల్గొన్నారు.

### భవాని కాలనీ అభివృద్ధి ప్రయాణం...

భవాని కాలనీ ఏర్పడి దాదాపు 5 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ కాలంలో మౌలిక సదుపాయాల కొరతతో కాలనీ వాసులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆ సమయంలో స్థానిక కార్పొరేటర్ భూపాల్ గౌడ్ సమక్షంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ని కలవగా, వారు కాలనీ అభివృద్ధికి నిధులు కేటాయించి త్రాగునీరు, డ్రైనేజీ, రోడ్లు వంటి మౌలిక సదుపాయాల కల్పనలో



భవాని కాలనీలో పార్కును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

ఎంతో సహాయపడ్డారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విశేష కృషికి భవాని కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

### పార్క్, టెంపుల్, వాటర్ ట్యాంక్ స్థలాల పరిరక్షణ:

కాలనీలో పార్క్ స్థలం, టెంపుల్ స్థలం, వాటర్ ట్యాంక్ స్థలం అన్యక్రాంతం కాకుండా కాపాడేందుకు మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర , మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్ సహాయంతో పార్క్ సమస్యను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కి వివరించగా, వారు స్పందించి కమిషనర్ కి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.



భవాని కాలనీ వాసులతో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, కమిషనర్ శరత్ చంద్ర

### పార్క్ అభివృద్ధి...

గత నెల రోజులుగా స్థానిక నాయకులు సాగర్ గౌడ్ , మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర , టిపిఓ వాణి , డీఈ , హైడ్రా సిఐ తిరుమలేష్ ల బృందం కలిసి అభివృద్ధి పనులు చేపట్టారు. కాలనీలో అభివృద్ధి పనులకు సహకరించిన అధికారులకు భవాని కాలనీ అసోసియేషన్ ధన్యవాదాలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు అశోక్ కుమార్, జనరల్ సెక్రెటరీ వెంకటేష్, ట్రెజరర్ నాగేశ్వర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు చక్రధర్ రెడ్డి, కిరణ్ బుడ్డే, రాజ్ కుమార్, ప్రేమ్ కుమార్ , తిరుపతి రెడ్డి, వాలంటీర్స్ కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

## రామకృష్ణాపురం గ్రామంలో

# ఘనంగా ఉగాది పండుగ

## ఆనవాయితీగా ఎడ్లబండ్ల ఊరేగింపు నిర్వహించిన రైతులు





గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి ఉత్సవ మూర్తుల ఊరేగింపులో పాల్గొన్న గ్రామ నాయకులు.. ఎడ్ల బండ్ల ఊరేగింపు నిర్వహిస్తున్న రైతులు

**కొత్తకోట, మార్చి 30(ప్రభాత ఉదయం) కొత్తకోట మండలంలోని రామకృష్ణాపురం గ్రామంలో ఉగాది విశ్వా వస నామ సంవత్సర పండుగను గ్రామ-స్తులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం గ్రామంలో తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండుగ సందర్భంగా ఆనవాయితీ శ్రీరామాంజనేయ వేణుగోపాల స్వామి ఆలయం ఎడ్లబండ్ల ప్రదర్శన భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సింగిల్ విండో మాజీ చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి, గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మూలమల్ల యుగంధర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ములమల్ల వెంకటేశ్వర రెడ్డి,డైరెక్టర్ శ్రీను, సంపత్ కుమార్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శివ ప్రసాద్, భరత్ యాదవ్ , సత్య రెడ్డి ,రాము ,శ్రీను, కృష్ణ ,శివ ,రాజు , గ్రామ రైతులు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.**



# గ్రూప్ -1 ఫలితాలలో ఉద్యోగం సాధించనున్న మండ్ల పవన్ కుమార్

కొత్తకోట, మార్చి 30(ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్రం లో ఇటీవల ప్రకటించిన గ్రూప్ 1 ఫలితాలలో కొత్తకోట మండలం వడ్డేవాట గ్రామానికి చెందిన మండ్ల పుష్పలత ,మండ్ల వెంకటస్వామి ( పోలీస్ ) కుమారుడు మండ్ల పవన్ కుమార్ 510 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 25వ ర్యాంకు (మల్టీ జోన్ ప్రకారం 10వ ర్యాంకు సాధించారు. బిసి ఏ గ్రూప్‌లో 2వ ర్యాంకు సాధించి డిప్యూటీ కలెక్టర్‌గా సెలెక్ట్ కాబోతున్నారని కుటుంభ సభ్యులు పోలీస్ వెంకటస్వామి తెలిపారు ఈ సందర్భంగా పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ పవన్ కుమార్, కుటుంబసభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. “RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608